265) మలహరి

ప॥ ఇన్నిటికి మూలం బీశ్వరు డాతని। మన్నన కొలదినె మలయుట గాక ॥

చ॥ మాయా మయమై మనియెడి జగమిది। చాయల నిందు నిజముగలదా।
కాయము సుఖదుఃఖములకు బొత్తిది। రేయి బగలు నొక రీతే కలదా ॥

చ॥ దైవా ధీనము తగు సంసారము। వారిని జీవుల వశమవునా।
ధావతి మనసిది తన కర్మమూలము। వేవేలైనా విడువగ వశమా ॥

చ॥ పంచేంద్రియముల బరగేటి బ్రదుకిది। చంచలంబు నిశ్చలమవునా।
యెంచగ శ్రీవేంకటేశ్వరు కృపతో। సంచయ మయితే సతమవుగాక ॥